# కావేటి సమ్మయ్యగా బట్టు పల్లి చౌరస్తా నామకరణం

## ఎమ్మెల్సీ దండే విఠల్ చేతుల మీదుగా బోర్డు ఆవిష్కరణ




**ఉద్యమ కెరటం, కాగజ్‌నగర్:** కాగజ్‌నగర్ పట్టణంలోని బట్టుపల్లి చౌరస్తాకు కావేటి సమ్మయ్యగా కొత్త పేరు పెట్టి దివంగత మాజీ ఎమ్మెల్యే కావేటి సమ్మయ్యకు ఘన నివాళి అర్పించారు. సమ్మయ్య వర్ధంతి సందర్భంగా బట్టుపల్లి చౌరస్తాను "కావేటి సమ్మయ్య చౌరస్తా"గా నామకరణం చేస్తూ ఏర్పాటు చేసిన బోర్డును ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ముఖ్య అతిథిగా హాజరై గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన నేతకు ఈ విధంగా గుర్తింపు ఇవ్వడం ఆనందకరమని తెలిపారు. పట్టణ అభివృద్ధిలో చౌరస్తాలకు ప్రత్యేక గుర్తింపు ఉండాలని, స్థానికుల అభిప్రాయాలను గౌరవిస్తూ సమ్మయ్య పేరు పెట్టడం మంచి నిర్ణయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ మాజీ చైర్మన్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, మున్నూరుకాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడల్లో నూ రాణించాలి

## ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు



**ఉద్యమ కెరటం, కాగజ్‌నగర్:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో నూ రాణించాలని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. పట్టణంలోని త్రిశూల్ పహాడ్ పై ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం నిర్వహించిన వార్షికోత్సవం, స్పోర్ట్స్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు క్రీడా రంగంలో ప్రతిభ కనబర్చాలని సూచించారు. క్రీడలు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పీఎం ఉషా నిధుల కింద రూ.3.4 కోట్ల వ్యయంతో కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం శరవేగంగా కొనసాగుతోందని తెలిపారు. అలాగే డిగ్రీ కళాశాలను రెసిడెన్షియల్ కళాశాలగా మార్చేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, ప్రొఫెసర్ జైకిషన్ ఓజా, డాక్టర్ కనకయ్య, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మి నరసింహం, లెక్చరర్లు జనార్ధన్, రాజేశ్వర్, డాక్టర్ శారద, దత్తాత్రేయ, డాక్టర్ దేవేందర్, రోజ్ మేరీ, వెంకటేశం, కృష్ణవేణి, శాంభవి, సానియా, అపూర్వ, రజిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంకమ్మ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవం



**ఉద్యమ కెరటం, వేంసూర్:** మండలంలోని వెంకటాపురం గ్రామంలో అంకమ్మ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవాలను గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామం మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహోత్సవాల సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలోని యువకులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొని భక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో తిరునాళ్లకు మరింత శోభను చేకూర్చారు. అంకమ్మ అమ్మవారి ఊరేగింపు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. మేళతాళాలు, డప్పుల నినాదాల మధ్య అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని గ్రామ వీధుల్లో ప్రదక్షిణగా తీసుకెళ్లగా భక్తులు హారతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొని మహోత్సవాలను విజయవంతం చేశారు. భక్తులకు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వేలాది మంది పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. మొత్తంగా వెంకటాపురం అంకమ్మ అమ్మవారి తిరునాళ్లు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరితంగా కొనసాగి గ్రామ ప్రజల ఐక్యతను ప్రతిబింబించాయి.

# ఆసిఫాబాద్ 'వెదురు' కళకు సరికొత్త జీవం

## జిల్లా కలెక్టర్ చొరవతో కళాకారుల ఉపాధికి భరోసా



**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్:** నైపుణ్యం ఉన్నా ఆదరణ కరువు.. సృజనాత్మకత ఉన్నా సౌకర్యాల లేమి.. వెరసి వెనుకబడిన జిల్లాలోని వెదురు కళాకారులు ఇంతకాలం ఎదురుచూసిన శుభసమయం ఆసన్నమైంది. కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని చేతివృత్తుల కళాకారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు జిల్లా యంత్రాంగం నడుం బిగించింది. సాలేగుడలోని వెదురు కళాకృతుల వర్క్ షాప్‌ను జిల్లా కలెక్ట ర్ హరిత సందర్శించడంతో ఈ ప్రాంతపు కళాకారుల్లో కొత్త ఆశలు చిగురించాయి.

**చీకటి నుంచి వెలుగు వైపు..**

సాలేగుడలో ఆర్.ఆర్.డి.ఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వెదురు కేంద్రం మౌలిక సదుపాయాల లేమితో ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ముఖ్యంగా విద్యుత్తు సౌకర్యం లేకపోవడం వల్ల ఆధునిక కళాకృతుల తయారీలో కళాకారులు వెనుకబడ్డారు. ఈ సమస్యను గుర్తించిన కలెక్ట ర్ హరిత, తక్షణమే విద్యుత్ కనెక్షన్ కల్పించాలని అధికారులను ఆదేశించారు. యంత్రాల వినియోగం పెరిగితే ఉత్పత్తుల నాణ్యత పెరగడమే కాకుండా, శ్రమ తగ్గి తక్కువ సమయంలో ఎక్కువ వస్తువులను తయారు చేసే వీలుంటుందని ఆమె కళాకారులకు భరోసా ఇచ్చారు. ఒక విప్లవాత్మక నిర్ణయంసాధారణంగా వెదురు కళాకారులకు ముడిసరుకు (వెదురు) సేకరించడం ఒక పెద్ద సవాలుగా మారింది. అటవీ ప్రాంతాల నుంచి వెదురు తెచ్చుకోవడంలో ఎదురయ్యే ఇబ్బందులను గమనించిన కలెక్టర్, జిల్లాలోని ప్రభుత్వ మరియు అటవీ భూముల్లో వెదురు సాగును ప్రోత్సహిస్తామని ప్రకటించారు.



### సానుకూల స్పందన.. సమస్యల పరిష్కారం

కేవలం హామీలకే పరిమితం కాకుండా, గతంలో శిక్షణ పొంది పెండింగ్‌లో ఉన్న స్టైఫండ్, కిట్లు మరియు సర్టి ఫికెట్లఅంశాన్ని కూడా కలెక్టర్ సీరియస్‌గా తీసుకున్నారు. అర్హులైన ప్రతి కళాకారుడికి ప్రభుత్వం నుంచి అందాల్సిన ప్రయోజనాలు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పడం పట్ల జిల్లా మెదర సంఘం హర్షం వ్యక్తం చేస్తోంది. వెదురుతో అద్భుతమైన కళాకృతులు తయారు చేసే నైపుణ్యం మన జిల్లా కళాకారుల సొంతం. ఇప్పుడు జిల్లా కలెక్టర్ కల్పిస్తున్న విద్యుత్ సౌకర్యం, సాగు ప్రోత్సాహకాలు తోడైతే, ఆసిఫాబాద్ వెదురు కళాకృతులు రాష్ట్ర సరిహద్దులు దాటి ప్రాచుర్యం పొందుతాయనడంలో సందేహం లేదు. అధికారుల పర్యవేక్షణ, కళాకారుల శ్రమ తోడైతే ఈ వర్క్ షాప్ ఒక ఆదర్శవంతమైన ఉపాధి కేంద్రంగా మారుతుంది.

# పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్ట ర్





## మధ్యాహ్న భోజన నాణ్యతపై ఆరా

**ఉద్యమ కెరటం, వాంకిడి :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, పౌష్టికాహారంతో కూడిన రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్ట ర్ హరిత ఆదేశించారు. గురువారం వాంకిడి మండలంలోని బెండారా గ్రామ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను కలెక్టర్ అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంటశాల, తరగతి గదులు మూత్రశాలలను స్వయంగా సందర్శించి పరిశుభ్రతను పరిశీలించారు. అనంతరం ప్రస్తుతం జరుగుతున్న వార్షిక పరీక్షల సరళిని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.కొందరు విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు కావడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేస్తూ, దీనికి గల కారణాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ బడులలో విద్యార్థుల కోసం ప్రభుత్వం అన్ని రకాల మౌలిక వసతులను కల్పిస్తోందని, విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని ఆమె సూచించారు. బడికి రాని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి, వారు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా ఉపాధ్యాయులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ముఖ్యంగా విద్యార్థులకు వడ్డించే భోజనం నాణ్యంగా, రుచిగా ఉండాలని, పాఠశాల పరిసరాలను ఎల్ల వ్వుడూ పరిశుభ్రంగా ఉంచాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదివాసీ విప్ల వ యోధుడు రాంజీ గోండుకు ఘన నివాళులు




**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ టౌన్:** ఆదివాసీ ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు రాంజీ గోండు 166వ వర్ధంతిని జిల్లా కేంద్రంలో ప్రజా సం ఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు రాంజీ గోండు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 1857 ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంలో భాగంగా అటవీ ప్రాంతం నుంచి బ్రిటీష్ సైన్యానికి సింహస్వప్నంగా మారిన రాంజీ గోండు చరిత్ర అమోఘమని వారు కొనియాడారు. సుమారు వెయ్యి మంది గోండు సైనికులతో దళాన్ని ఏర్పాటు చేసి పరాయి పాలనపై తిరుగుబాటు చేసిన ఆయనను, 1860 ఏప్రిల్ 9న నిర్మల్ లోని ఒక మర్రి చెట్టు కు బ్రిటీష్ వారు సామూహికంగా ఉరి తీశారని గుర్తుచేశారు. ఈ త్యాగపూరిత చరిత్రను భవిష్యత్ తరాలకు అందించేలా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పాఠ్యపుస్తకాల్లో రాంజీ గోండు జీవిత విశేషాలను చేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, సిఐటియు జిల్లా కార్యదర్శి జాదవ్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన భూమి అంటూ బెదిరింపులు..!

- జేసీబీతో అక్రమ ప్రవేశం..
- నిందితుడు దుర్వా శంకర్ రిమాండ్

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ :** చట్టబద్ధంగా కొనుగోలు చేసిన భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తూ, యజమానిని బెదిరింపులకు గురిచేస్తున్న వ్యక్తిని ఆసిఫాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడు దుర్వా శంకర్‌ను పట్టుకుని రిమాండ్‌కు తరలించినట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ పి. బాలాజీ వర ప్రసాద్ వెల్లడించారు.పోలీసుల వివరాల ప్రకారం, ఆసిఫాబాద్‌కు చెందిన దుర్వా శంకర్ గత రెండు సంవత్సరాలుగా ఫిర్యాదుదారుని వేధిస్తున్నాడు. సదరు భూమి గిరిజనులకు చెందినదని, తనకు డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి చేసేవాడు. బాధితుడు తాను ఈ భూమిని చట్టబద్ధంగా వేలం ద్వారా కొనుగోలు చేశానని వివరించినా వినిపించుకోకుండా, డబ్బులు ఇవ్వకపోతే తన మనుషులతో భూమిని ఆక్రమిస్తానని హెచ్చరిస్తూ వచ్చాడు. ఈ క్రమంలోనే గత నెల 29వ తేదీన దుర్వా శంకర్ తన అనుచరులు, దుర్వా ధాము కుటుంబ సభ్యులతో కలిసి జేసీబీ యంత్రంతో అక్రమంగా భూమిలోకి ప్రవేశించాడు. ఆ భూమి తమ పూర్వీకులదని చెబుతూ అక్కడ ఉన్న చెట్ల ను తొలగించారు. అంతేకాకుండా, ఫిర్యాదుదారుడికి ప్రాణభయం కలిగించేలా బెదిరింపులకు పాల్పడి, ఆ భూమి గిరిజనులదంటూ అక్కడ ఫ్లె క్సీలను ఏర్పాటు చేశారు.బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మార్చి 29న ఆసిఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన దుర్వా శంకర్‌ను ఏప్రిల్ 09న పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో పాలు పంచుకున్న మిగిలిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్హెచ్ఓ తెలిపారు.



# అంగన్వాడీ కేంద్రం తనిఖీ

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ రూరల్ :** రాజంపేట గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాన్ని సర్పంచ్ బుర్సా పోచయ్య, వార్డు సభ్యులు సందర్శించారు. ఈ సంద ర్భంగా కేంద్రంలోని సదుపాయాలను పరిశీలించి, స్థాని కుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వార్డు సభ్యులు గులాం జావిద్, కిషోర్ కేంద్రంలో ఉన్న లోపాలను సర్పంచ్ దృష్టికి తీసుకువస్తూ, వెంటనే పరిష్కరించాలని కోరారు. దీనిపై సర్పంచ్ సాను కూ లంగా స్పందిస్తూ, సమ స్యలను అధి కారుల దృష్టికి తీసుకెళ్లి మెరుగైన సేవలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.

# హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చే కుట్ర

- అప్రమత్తంగా లేకపోతే తెలంగాణకు నష్టం
- డా. గుగులోత్ రాజునాయక్

**ఉద్యమ కెరటం, వరంగల్:** హైదరాబాద్‌ను దేశ రెండవ రాజధానిగా ప్రకటించి కేంద్ర పాలిత ప్రాంతంగా (యుటీ) మార్చే దిశగా కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు నిఘా వర్గాల సమాచారం వెలువడుతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాకతీయ యూనివర్సిటీ స్టూడెంట్స్ లీడర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసిన డా. గుగులోత్ రాజునాయక్ అన్నారు. ఈ మేరకు ఆయన విడుదల చేసిన ప్రకటనలో పలు అంశాలను ప్రస్తావించారు. హైదరాబాద్‌ను యుటీగా మార్చితే తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతుందని, రాష్ట్రానికి ప్రధాన ఆదాయ వనరైన హైదరాబాద్ నుంచి వచ్చే సుమారు 60 శాతం ఆదాయం కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన లక్ష్యాలకు ఇది పెద్ద దెబ్బ అవుతుందని పేర్కొన్నారు. హైదరాబాద్ భౌగోళిక, వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండడం, నగర విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు, డిఫెన్స్ కారిడార్, మెట్రో విస్తరణ వంటి అంశాలను ఆధారంగా తీసుకుని రెండో రాజధానిగా మార్చే ప్రతిపాదనలు వస్తున్నాయని తెలిపారు. అయితే ప్రత్యేక కారణాలు లేకుండానే హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చే ప్రయత్నాలు చేయడం సరైంది కాదన్నారు. కేంద్ర పాలిత ప్రాంతం అంటే కేంద్ర ప్రభుత్వ ప్రత్యక్ష పాలనలో ఉండే ప్రాంతమని, అక్కడ రాష్ట్రాలకు ఉన్న పూర్తి అధికారాలు ఉండవని వివరించారు. శాసనసభ ఉన్న ప్రాంతాల్లో కూడా తుది నిర్ణయాధికారం లెఫ్టినెంట్ గవర్నర్ చేతుల్లోనే ఉంటుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే సమయంలో కూడా హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేయాలని కొన్ని వర్గాలు ప్రతిపాదించినప్పటికీ, తెలంగాణ ఉద్యమకారులు తీవ్రంగా వ్యతిరేకించడంతో ఆ ప్రతిపాదనను విరమించుకున్నారని గుర్తు చేశారు. అనంతరం హైదరాబాద్‌ను పది సంవత్సరాల పాటు ఉమ్మడి రాజధానిగా కొనసాగించే నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చితే తెలంగాణకు ఆర్థిక, సామాజిక, పరిపాలనా పరంగా తీవ్రమైన ప్రభావం ఉంటుందని, సంక్షేమ పథకాల అమలుపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. ఈ అంశంపై తెలంగాణ ప్రజలు, పౌర సమాజం ముందుగానే అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# ఖర్గే వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ ఆందోళన

- దిష్టిబొమ్మ దహనం.. పోలీసులతో తోపులాట

**ఉద్యమ కెరటం, హనుమకొండ:** ఏఐసీసీ అధ్యక్షుడు మల్లి కార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బీజేపీ నాయకులు హనుమకొండ జిల్లా కాజీపేట చౌరస్తాలో గురువారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం బీజేపీ నాయకులు మాట్లాడుతూ ఓ సభలో మల్లి కార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలు అనుచితమని విమర్శించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌పై చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఓట్ల కోసం కాంగ్రెస్ నాయకులు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల శ్రీకాంత్, 47వ డివిజన్ అధ్యక్షులు గంధసిరి శ్రీకాంత్, 63వ డివిజన్ అధ్యక్షులు రేణికుంట్ల కళ్యాణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీసులు, బీజేపీ కార్యకర్తల మధ్య కొంతసేపు తోపులాట చోటుచేసుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షురాలు, ఎమ్మెల్యే అభ్యర్థి రావు పద్మ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అలాగే జిల్లా ఉపాధ్యక్షులు నర్మేట శ్రీనివాస్, కార్యదర్శులు జరీనా, అర్చన మధు, సీనియర్ నాయకులు చిర్ర నర్సింగ్ గౌడ్, రామలింగం, అంకెశ్వరపు కుమార్, గడప శివ, శనిగరపు చందర్, భగవాన్ దాస్, కహిత రాజ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు మేకల శ్రవణ్, శ్రీనివాస్, గొర్రె శ్రీనివాస్, భారత్, కుమార్, విష్ణు, దేవేందర్, అనీష్, సంపత్, నరేష్, శరత్ తదితరులు పాల్గొ న్నారు.



# హిందీ ఉపాధ్యాయురాలు గీతకు శ్రద్ధాంజలి

- మూల్యాంకన కేంద్రంలో మౌనం పాటించిన హిందీ ఉపాధ్యాయులు

**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్:** ఇటీవల అనారోగ్య కారణాలతో అకాల మరణం పొందిన హిందీ ఉపాధ్యాయురాలు బి.గీతకు హిందీ భాష సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం శ్రద్ధాంజలి ఘటించారు. జిల్లా కేంద్రంలోని సెయింట్ జోసెఫ్ కాన్వెంట్ హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన పదో తరగతి మూల్యాంకన కేంద్రంలో హిందీ భాషా ఉపాధ్యాయులు కలిసి ఆమెకు నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రెండు నిమిషాలు మౌనం పాటించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఉపాధ్యాయ వృత్తి పట్ల గీత చూపిన నిబద్ధతను కొనియాడారు. ఈ సందర్భంగా హిందీ భాష సేవా సమితి జిల్లా అధ్యక్షులు సుకుమార్ పేట్కులే మాట్లాడుతూ బేల మండలం చప్రాల ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న గీత అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని అన్నారు. ఈ దుఃఖ సమయంలో ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హిందీ భాష సేవా సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ ద్రోణాలే, జిల్లా ఉపాధ్యక్షులు జావేద్ అలీ, కార్యవర్గ సభ్యులు ఆర్.సాంబన్న, భాస్కర్, డి.శ్రీనివాస్, ఎల్.సుదర్శన్, ఆర్.రాంజీ, జాకీర్ హుస్సేన్, వై.వినాయక్, ఎల్.దినేష్, ఎ.చంద్రశేఖర్, సతీష్ కుమార్, మహిళా కార్యవర్గ సభ్యులు కె.రేఖ, మంజూష, మేరీ, వనిత, గిరిజా తదితరులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీ సేవలకు డిజిటల్ మద్దతు

- అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేసిన మంత్రి సీతక్క

**ఉద్యమ కెరటం, హనుమకొండ:** అంగన్‌వాడీ కేంద్రాల్లో సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు ప్రభుత్వం డిజిటల్ విధానాన్ని ప్రవేశపెట్టిందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్ల ద్వారా పిల్లలు, గర్భిణీలు, బాలింతల వివరాలను సులభంగా నమోదు చేయడం సాధ్యమవుతుందని అన్నారు. పోషకాహార కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు పర్యవేక్షణ మరింత పారదర్శకంగా జరుగుతుందని పేర్కొన్నారు. ఈ డిజిటల్ మద్దతుతో అంగన్‌వాడీ సేవలు ప్రజలకు వేగంగా చేరే అవకాశం కలుగుతుందని వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా మహిళలు, చిన్నారులకు అందుతున్న సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు స్మార్ట్ ఫోన్లు ఉపయోగపడతాయని అన్నారు. డిజిటల్ విధానాల ద్వారా సేవలను ప్రజలకు చేరవేయడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, అధికారులు, ప్రజాప్రతినిధులు, చైర్మన్లు, డైరెక్టర్లు తదితరులు పాల్గొ న్నారు.




# కారుణ్య నియామకం క్రింద 8 మందికి నియామక పత్రాలు

**జిల్లా కలెక్టర్ కె.హరిత**

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ టౌన్:** కారుణ్య నియామకం క్రింద 8 మందికి నియామక పత్రాలు అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్ట ర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావులతో కలిసి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నియామక పత్రాలు పొందిన వారు తమకు కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# చెరువు కాలుష్య సమస్యకు ఎమ్మెల్యే పరిష్కారం

**ప్రత్యామ్నాయ కాలువ తవ్వించి కలుషిత నీటి మళ్లింపు**




**ఉద్యమ కెరటం, వరంగల్:** వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గంలోని కాజీపేట మండల పరిధిలోని మడికొండ రాంపూర్ డంపింగ్ యార్డు సమీపంలో ఉన్న వాగు ద్వారా కలుషిత నీరు మడికొండ చెరువులోకి చేరుతున్న సమస్యను మడికొండ ముదిరాజ్ సంఘ సభ్యులు ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు దృష్టికి తీసుకెళ్లా రు. ఈ విషయంపై వెంటనే స్పందించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కెఆర్ నాగరాజు గురువారం సంబంధిత అధికారులతో కలిసి సమస్యను పరిశీలించారు. అనంతరం డంపింగ్ యార్డు సిబ్బంది, టాటా హీటాక్సీ యంత్రం సహాయంతో చెరువులోకి ప్రవహిస్తున్న కలుషిత నీటిని నిలువరించేందుకు ప్రత్యామ్నాయ కాలువ తవ్వించి, ఆ నీటిని ఇతర దిశకు మళ్లించే చర్యలు చేపట్టించారు. ఈ చర్యతో మడికొండ చెరువు నీటి కాలుష్యం నివారించబడుతుందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. సమస్యపై వెంటనే స్పందించి పరిష్కారం చూపిన ఎమ్మెల్యే నాగరాజుకు మడికొండ ముదిరాజ్ సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దువ్వా శ్రీకాంత్, దువ్వ నవీన్, చిన్న కుమార్, విజయ్, కొమురయ్య, కుక్కల దేవరాజ్, శ్రీకాంత్, నర్ర దుర్గ య్యతో పాటు ముదిరాజ్ సంఘ పెద్దలు, స్థానికులు పాల్గొ న్నారు.

# పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి రూ.25 వేల విరాళం



**ఉద్యమ కెరటం, హనుమకొండ:** పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణం కోసం దామెర గ్రామ మాజీ సర్పంచ్ గురజాల శ్రీరామ్ రెడ్డి గురువారం రూ.25వేలు విరాళంగా అందజేశారు. ఆలయ నిర్మాణానికి సహకారం అందించిన ఆయనకు, కుటుంబ సభ్యులకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి , ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ముందుండి సహకరించడం అభినందనీయమని కొనియాడారు. ఆలయ నిర్మాణ పనులు భక్తుల సహకారంతో కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ గురజాల శ్రీరామ్ రెడ్డి కుటుంబానికి ప్రత్యేకంగా అభినందించారు.

# వృద్ధుల సేవే సమాజ సేవ

- మహబూబాబాద్‌లో వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ప్రారంభించిన మంత్రి సీతక్క




**ఉద్యమ కెరటం, హనుమకొండ:** వృద్ధుల సేవే సమాజ సేవ అని, వృద్ధు ల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి , మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వయోవృద్ధు ల కోసం ఏర్పాటు చేసిన డే కేర్ సెంటర్‌ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డే కేర్ సెంటర్ల ద్వారా వృద్ధులకు ఆశ్రయం కల్పించడం జరుగుతుందని తెలిపారు. వృద్ధులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు వారి గౌరవం కాపాడటం మన బాధ్యత అన్నారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. వృద్ధులు సౌకర్యవంతంగా సమయం గడిపేందుకు ఈ డే కేర్ సెంటర్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వయోవృద్ధులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, శాసన సభ్యులు కోరం కనకయ్య, పలువురు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొ న్నారు.

# అరైవ్–అలైవ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు




**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్:** ఈనెల 13 నుంచి 18వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న అరైవ్–అలైవ్ రహదారి భద్రత కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, రవాణా, వైద్య, విద్య, రహదారులు భవనాలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో రహదారి భద్రత, అరైవ్–అలైవ్ కార్యక్రమంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపాలిటీలో రహదారి భద్రతపై గ్రామసభలు నిర్వహించి రహదారి భద్రత కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారి ప్రమాదాలతో కలిగే నష్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. ఈనెల 14న బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రజలు, వాహనదారులతో రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించాలని సూచించారు. లారీ, ఆటో డ్రైవర్ల కోసం వైద్య శిబిరాలు నిర్వహించాలని చెప్పారు. ప్రతి కార్యాలయంలో ఉద్యోగులు, అధికారులకు రహదారి భద్రత నిబంధనలపై అవగాహన కల్పించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు నడిపేవారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని సూచించారు. ప్రతినెల జిల్లా కలెక్టర్ అధ్యక్షతన రహదారి భద్రత కమిటీ సమావేశాలు నిర్వహించి ప్రమాదాలను తగ్గించే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ప్రయాణికుడు సురక్షితంగా తన గమ్యానికి చేరుకునేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ కె.హరిత, అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, పోలీస్, రవాణా, విద్య, వైద్య, రహదారులు భవనాల శాఖల అధికారులతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరిత మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో జిల్లాలో అరైవ్–అలైవ్ కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా విజయవంతం చేస్తామని తెలిపారు. ప్రతిరోజు నిర్వహించే కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో జాతీయ రహదారుల సంస్థ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వెదురు కళాకృతుల వర్క్‌షాప్‌కు విద్యుత్ సౌకర్యం కల్పిస్తాం





జిల్లా కలెక్టర్ హరిత

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్:** వెదురుతో తయారు చేసే కళాకృతుల వర్క్‌షాప్‌కు విద్యుత్ సౌకర్యం కల్పించి కళాకారులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హరిత అన్నారు. గురువారం ఆసిఫాబాద్ మండలం సాలేగూడ గ్రామంలో సిఎస్ఆర్ నిధులతో ఆర్ఆర్ డిఎ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వెదురు కళాకృతుల వర్క్‌షాప్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వర్క్‌షాప్‌లో జరుగుతున్న పనులను పరిశీలించి కళాకారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్క్‌షాప్‌కు విద్యుత్ సౌకర్యం కల్పించడంతో పాటు వెదురుతో వివిధ రకాల కళాకృతులను తయారు చేసేలా ప్రోత్సహిస్తామని తెలిపారు. తద్వారా స్థానిక కళాకారులకు ఉపాధి అవకాశాలు పెంపొందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అదేవిధంగా జిల్లాలోని ప్రభుత్వ భూములు, అటవీ భూముల్లో వెదురు సాగు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో వర్క్‌షాప్‌లో శిక్షణ పొందిన వారికి స్టైఫండ్, కిట్స్, శిక్షణ సర్టిఫికెట్లు అందలేదని కళాకారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటిపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మెదర సంఘం ప్రధాన కార్యదర్శి రాపాల శ్రీనివాస్, చేతివృత్తుల కళాకారులు మహేందర్, నర్సయ్య, రాజేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో బోథ్ అటవీ శాఖ అధికారులు

- లంచం తీసుకుంటూ పట్టు బడ్డ ఇద్దరు అధికారులు



**ఉద్యమ కెరటం, నేరడిగొండ(బోథ్):** బోథ్ మండల కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయంలో గురువారం ఏసీబీ అధికారులు దాడి చేసి లంచం తీసికుంటున్న అటవీ శాఖ రెంజ్ అధికారి టి.ప్రణయ్, జూనియర్ అసిస్టెంట్ ఎస్.పరశురామ్ లను గురువారం రెడ్ హ్యాండ్ గా పట్టుకున్నారు. సంబంధిత అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఫిర్యాదుదారుడు ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద హరితహారం ప్రాజెక్ట్ కోసం సరఫరా చేసిన నీటికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న రూ.5లక్షల 9వేల చెక్కును క్లియర్ చేయించినందుకుగాను జూనియర్ అసిస్టెంట్ పరశురామ్ ఫిర్యాదుదారుడి నుంచి రూ.15వేలు డిమాండ్ చేసి తీసుకున్నాడు. అదే సమయంలో ఏసీబీ అధికారులు అతని వద్ద నుంచి రూ.15వేల సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు అధికారులు తమ అధికారిక పదవిని దుర్వినియోగం చేశారని, ఇద్దరిని అదుపులోకి తీసుకుని కరీంనగర్‌లోని ఎస్పిఈ, ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయమూర్తి ముందు హాజరుపర్చడం జరుగుతోందని తెలిపారు. కేసు దర్యాప్తులో ఉందని, భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదు దారుని వివరాలు గోప్యంగా ఉంచడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారి లంచం డిమాండ్ చేసినా చట్ట ప్రకారం చర్య తీసుకోవడం కోసం ప్రజలు ఏసీబీ టోల్ ఫ్రీ నం. 1064పై సంప్రదించాలని సూచించారు. ఏసీబీ తెలంగాణను సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లైన వాట్సాప్ నం.9440446106, ఫేస్‌బుక్ తెలంగాణ ఏసీబీ, ట్విట్టర్ @తెలంగాణ ఏసీబీ ద్వారా కూడా సంప్రదించవచ్చని సూచించారు.. బాధితుల పేరు వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని వివరించారు.

# టీఎస్ఎస్డీసీ చైర్మన్ అన్వేష్ రెడ్డికి వినతి



**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్:** తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ (టీజీఎస్ఎస్డీసీ) చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సుంకేట అన్వేష్ రెడ్డిని గురువారం డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ జాదవ్ నరేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు రైతు సమస్యలపై ఆయనకు వినతిపత్రం అందజేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు సకాలంలో అందేలా చూడాలని, విత్తన సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని చైర్మన్‌ను కోరారు. అనంతరం అన్వేష్ రెడ్డిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ, జిల్లా నాయకులు మల్లేష్, జాదవ్ వసంత్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రిటీష్ పాలకులను గడగడ లాడించిన వీరుడు రాంజీ గోండ్



**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్:** ఆనాటి బ్రిటీష్ పాలకులకు గడగడ లాడించిన వీరుడు రాంజీ గోండ్ అని రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎంపీ సోయం బాపూరావు అన్నారు. రామ్ జీ గోండ్ 166వ వర్ధంతి సందర్భంగా గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రాంజీ గోండ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ పాలకులకు రాంజీ గోండ్ ను అంతం చేసే శక్తి లేకపోవడంతో నిజాం పాలకులతో చేతులు కలిపి నిర్మల్ జిల్లాలోని వెయ్యి ఊరల మర్రికి ఉరివేసి చంపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు గండ్రత్ సుజాత, రాజ్ గోండ్ సేవ సమితి జిల్లా అధ్యక్షులు తానాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాం వద్ద పటిష్ట భద్రత చర్యలు

జిల్లా కలెక్టర్ హరిత



**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎం)లను భద్రపర్చిన గోదాం వద్ద పటిష్టమైన భద్రత చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరిత తెలిపారు. నెలవారీ తనిఖీలో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదాంను సందర్శించారు. గోదాం గేటుకు సీలు వేసిన తాళాలతో పాటు సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం గోదాం వద్ద సీసీ కెమెరాల పర్యవేక్షణతో పాటు కట్టు దిట్టమైన భద్రతా ఏర్పాట్లు కొనసాగుతున్నాయని తెలిపారు. అనంతరం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయ ఆవరణలో ఉన్న ఉద్యానవనాన్ని సందరిశంచారు. కలెక్టరేట్‌కు వివిధ పనుల నిమిత్తం వచ్చే సందర్శకులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు నీడనిచ్చే చెట్లు, పూల మొక్కలను నాటాలని సూచించారు. పిచ్చి మొక్కలను తొలగించి వాటి స్థానంలో నీడనిచ్చే చెట్లు, పండ్ల మొక్కలు నాటాలని ఆదేశించారు. భారీ వర్షాలతో గుంతలు ఏర్పడిన ప్రాంతాల్లో మొరం వేసి స్థలాన్ని చదును చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు జమిల్ శ్యాంలాల్, ముసాఫిర్ హుస్సేన్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామకాల్లో 8 మందికి ఉద్యోగాలు



**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్:** కారుణ్య నియామకాల్లో ఎనిమిది మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేసినట్లు జిల్లా కలెక్టర్ కె.హరిత తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో ఉన్న కలెక్టర్ చాంబర్‌లో జిల్లా అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావులతో కలిసి కలెక్టర్ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నియామక పత్రాలు పొందిన వారు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేయాలని సూచించారు. బాధ్యతతో పనిచేసి ప్రభుత్వ సేవలో మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన బోధన చేయాలి

జిల్లా కలెక్టర్ హరిత



**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్:** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు రుచికరమైన మధ్యాహ్న బోజనం అందించాలని జిల్లా కలెక్టర్ హరిత అన్నారు. గురువారం వాంకిడి మండలం బెండారా గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం వంటశాల, మూత్రశాలలు, తరగతి గదులతో పాటు విద్యార్థులకు నిర్వహిస్తున్న వార్షిక పరీక్షల తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం బడుల్లో అనేక మౌలిక వసతులు కల్పిస్తుందని అన్నారు. విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలన్నారు. గైర్హాజరయ్యే విద్యార్థుల తల్లి దండ్రులతో మాట్లాడి బడికి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# మహనీయుల త్యాగ ఫలమే నేటి స్వాతంత్రం



**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్:** రామ్ జీ గోండ్ లాంటి మహానీయుల త్యాగ ఫలమే నేటి మన స్వాతంత్రం అని మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్ అన్నారు. రామ్ జీ గోండ్ 166వ వర్ధంతి సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలో ఘన నివాళులు అర్పించారు. ఆదిలాబాద్ జిల్లా అంటే అడువుల జిల్లానే కాకుండా ఆదివాసీల జిల్లా అని గుర్తు చేశారు. వారి సంస్కృతి, సంప్రదాయాలు చాలా గొప్పవని పేర్కొన్నారు. దేశ స్వతంత్ర్య సమరంలో రాంజీగోండ్ పాత్ర కీలకమన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంతో పాటు ఆదివాసీల హక్కుల కోసం వారు పోరాడారని అన్నారు. చిన్నచిన్న సమస్యలకే ఆత్మహత్యలు చేసుకునే వారు స్వాతంత్ర్య సమరయోధుల ధైర్యసాహలను స్ఫూర్తిగా తీసుకుంటే ఎంతటి సమస్యనైనా ఛేదించవచ్చని తెలిపారు. నా ప్రాంత ఆదివాసీ సోదరులు తెలియజేసిన సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు మడావి రాజు, సిడం రాంకిషన్, కుర్సుంగ తానాజీ, గేడం మాదవ్, జంగు పటేల్, దుర్వ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

